పలు స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టరు ఎమ్. పెంచలయ్య ఆదేశాల మేరకు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణాధికారి డాక్టరు షేక్ . ఖాదర్ వలి, జిల్లా మాస్ మీడియా అధికారి కె. కనకరత్నం డి ఎల్ ఏ సి మెంబర్స్ పలు స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిజిహెచ్, కిమ్స్ హాస్పిటల్ , ఐశ్వర్య ఫెర్టిలిటీ ఆసుపత్రి, అమృత చెస్ట్ హాస్పిటల్స్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి/జిల్లా లేప్రోసి ఎయిడ్స్ క్షయ నివారణాధికారి డాక్టరు షేక్ . ఖాదర్ వలి స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

నేడు, రేపు, సిపిఎం జిల్లా మహాసభలు

భారత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు (సిపిఎం) 25వ జిల్లా మహాసభలు ఇందుకూరుపేట మండల కేంద్రంలో నేడు, రేపు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఆ ప్రాంతం ముస్తాబైంది. నేడు ఉదయం 9 గంటలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు సభలను ప్రారంభించనున్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభల్లో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రతినిధులు ఇందుకూరుపేట చేరుకున్నారు. ఈ ప్రాంతం అంతా ఎర్ర తోరణాలతో రెపరెపలాడుతోంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ మహా సభల్లో మూడేళ్ల కాలంలో చేపట్టిన ఉద్యమాలు, రానున్న కాలంలో నిర్వహించనున్న ఉద్యమాలకు సంబంధించి చర్చించనున్నారు. నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటారు.

◆ఇందుకూరుపేటలో నేడు ప్రదర్శన, బహిరంగ సభ

◆ప్రతినిధుల సభను ప్రారంభించనున్న వివిఎస్ఆర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజా ఉద్యమాలు నిర్వహించడంతో ముందుడే సిపిఎం నేడు, రేపు ఇందుకూరుపేట మండల కేంద్రలో జిల్లా మహాసభలు నిర్వహించనుంది. ప్రతి మూడేళ్లకోసారి జరిగే మహాసభల్లో ప్రజా సమస్యలపై ఆపార్టీ నేతలు సుదీర్ఘ చర్చలు జరుపుతారు. ఇటీవల కాలంలో ఆపార్టీ నిర్వహించిన అనేక పోరాటాలు ప్రజల్లో మంచి గుర్తింపు తీసుకొచ్చింది. కృష్ణపట్నం పోర్టులోని ఎపి జెన్కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సుమారు 296 రోజులు సుదీర్ఘ పోరాటం చేశారు. కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలను కలుపుకొని ముందుకు సాగారు. కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ తరలింపు నకు వ్యతిరేకంగా సిపిఎం, కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాటం జరిపింది. కార్మికులకు అండగా నిలిచింది. ఇప్పటికీ ఈ సమస్యపై ఇతర రాజకీయపార్టీలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తు న్నారు. జిల్లా సమాగ్రాభివృద్ధి సాధించాలని కోరుతూ జిల్లా వ్యాపంగా పాదయాత్రలు చేసి, నెల్లూరులో భారీ బహిరంగ సభలు నిర్వహించారు. జిల్లా అభివృద్ధికి ఏం కావాలి. ఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అనే అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. సోమశిల హైలెవల్ కెనాల్, సోమశిల అప్రాన్ నిర్మాణం, రైతు సమ స్యలు, మద్దతు ధర విష యం లోను ఆపార్టీ పోరాటాలు నిర్వహించింది. ప్రచారభేరి పేరుతో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించి ప్రజల, కష్ట , సుఖాలు నేతలు తెలుసుకున్నారు. ప్రభుత్వానికి పోరాటాల ద్వారా తెలియజేశారు. కరెంట్ ఛార్జీలు పెరుగుదల, ట్రూఅప్ ఛార్జీలు, వంటి ప్రజా సమస్యలపైనా చైతన్యం చేశారు. అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు సుదీర్ఘ పోరాటం నిర్వహించారు. ఇసుక, మద్యం పాలసీలపైనా ఆపార్టీ ఆందోళన నిర్వహిం చింది. గత మూడు సంవత్స రాల కాలంలో కార్మికులు, కర్షకు లు, మహిళలు, విద్యార్థులు, యువత, అందరి సమస్యలపైనా సమరశీల పోరాటాలు చేశారు. మూడేళ్లలో జరిగిన పోరాటాలను మహా సభలో సమీక్షించనున్నారు. నూతన ఎన్‌డిఎ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చింది. ఇటీవల ఇసుక, మద్యం పాలసీ, ట్రూఅప్ ఛార్జీలపై పోరాటం చేశారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై పోరాటాలకు రూపకల్పన ఈ మహాసభల్లో చేయనున్నారు.

సిపిఎం ప్రతినిధుల సభకు సిద్ధమైన ఎస్ఎస్ ఫంక్షన్ హాల్

ఇందుకూరుపేటలో ఎర్రజెండా రెపరెపలు

నేడు ప్రదర్శన, బహిరంగ సభ..!

సిపిఎం 25వ జిల్లా మహాసభలకు ఇందుకూరుపేట ముస్తాబైంది. ఎస్, ఎస్ ఫంక్షన్ హాల్లో ఉదయం 9 గంటలకు ఆపార్టీ సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ పతాకావిష్కరణతో సభలు ప్రారంభంకానున్నాయి. రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రతినిధుల సభలో ప్రారంభ ఉపన్యాసం చేస్తారు. సాయంత్రం 4 గంటలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి షాదీమంజిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో వి. శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, తదితరులు పాల్గొంటారు. ఈ సభలను ప్రతినిధులకు జిల్లా నలుమూలల నుంచి 225 మంది హాజరు కానున్నారు.

ప్రజల ఆస్తుల భద్రతే లక్ష్యం:నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రజల ఆస్తికి భద్రత, రక్షణ కల్పించడమే లక్ష్యంగా భూసమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను ప్రారంభించినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం నగరంలోని 11వ వార్డు ఎన్‌టిఆర్ నగర్ వార్డు సచివాలయంలో రెవెన్యూ సదస్సును మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు పూర్తి రక్షణ కల్పిస్తూ క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు డిసెంబరు 6నుంచి జనవరి 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్‌డిఒ అనూష, తహశీల్దార్ షఫీ మాలిక్, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన ఎంపి వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో కేంద్రమంత్రిని కలిసి ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం కేంద్రమంత్రితో భేటీ అయి వివిధ అంశాలపై వారితో చర్చించారు.

జనసేనలో గిరిజనులు చేరిక

ప్రజాశక్తి -నెల్లూరు : డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పట్ల ప్రేమతో, వారి విధానాలకు ఆకర్షితులై శుక్రవారం జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో రిటైర్డ్ రైల్వే ఎంప్లాయి దాసరి పోలయ్య ఆధ్వర్యంలో 50మంది గిరిజన కుటుంబాలు జనసేన పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. ఏపీ టిడ్కో చైర్మన్ జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు జనసేన సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

హోంగార్డు సేవలు భేష్

ప్రజాశక్తి-నెల్లూరు: హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ పోలీసు శాఖకు వెన్నెముక వలే నిలచి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తుందని, వారి సేవలు అభినంద నీయమని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం 62 వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని నగరంలోని పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్ర మానికి ఎస్‌పి ముఖ్యఅతిథిగా హాజరై పోలీసు వాయిద్యాల మధ్య గౌరవ వందనం స్వీకరించి, హోంగార్డ్స్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్)సిహెచ్ . సౌజన్య , అడిషనల్ ఎస్.పి.(ఏఆర్) జి.మునిరాజ, డిఎస్‌పి ఎస్‌బిశ్రీనివా స రావు, హోంగార్డ్సు పాల్గొన్నారు

మంత్రి నారాయణను కలిసిన 'హంస'

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక ఏసీ నగర్ బిసికెసి కళ్యాణమండపం నందు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణను ఏపి హంస ప్రతినిధులు కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చూపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఏపీ హంస జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు ఉద్యోగుల సమస్యలు గురించి తెలియజేశారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు:సిపిఎం జిల్లా 25వ మహాసభలో డిసెంబర్ 7,8 తేదీల్లో ఇందుకూరుపేటలో జరుగుతున్నాయని, ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించడం జరుగుతుం దని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలియజేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కరించాలని, కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ తరలింపునకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని, నిరుద్యోగ సమస్యకు పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు నిలవైన కోవూరు నియోజకవర్గ ఇందుకూరుపేట మండలంలో సిపిఎం మహాసభల సందర్భంగా డిసెంబర్ 7వ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు ఎస్ఎస్ కళ్యాణమండపం నుండి షాదీ మందిర్ వరకు భారీ ప్రజా ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలియజేశారు. ఈ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి. శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్‌సి,రాష్ట్ర కమిటీ సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లాకార్యదర్శి మూలం రమేష్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. కార్మికులు, కర్షకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఈ మహాసభ లను జయప్రదం పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ఏ రంగంలోనైనా విజయం సాధించాలి

ప్రజాశక్తి-వెంకటాచలం: విద్యార్థులు ఏ రంగంలోనైనా విజయం సాధించాలని ఎస్‌పి కృష్ణకాంత్ పేర్కొన్నారు. కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని అబ్దుల్ కలాం భవనంలో శుక్రవారం మధ్యాహ్నం విద్యార్థి ప్రవేశోత్సవ కార్యక్రమం విద్యార్థుల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎస్. విజయభాస్కర రావు, గౌరవనీయ ఉపకులపతి (ఇన్‌ఛార్జ్), ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్‌పి జి. కష్ణకాంత్, ప్రత్యేక అతిథిగా విచ్చేసి తన సందేశాన్ని అందజేశారు. డాక్టర్ కె. సునీత, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ (ఇన్‌చార్జ్), గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఎస్‌పి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "మీరు ఏ రంగంలోనైనా ఉత్తమ విజయాన్ని సాధించాలనుకుంటే, మీరు చేసే ప్రతి పనిలో కృషి, నిబద్ధత సమయపాలన ఉండాల న్నారు. ఆచార్య ఎస్. విజయభాస్కర రావు గౌరవనీయ ఉపకులపతి, ముఖ్య అతిథిగా మాట్లాడుతూ, "మన దేశంలో విద్య ప్రతి వ్యక్తికి సమానంగా అందించబడాలన్నారు. కార్యక్రమం లో డాక్టర్ కె. సునీత, ప్రిన్సిపల్ ఇన్‌ఛార్జ్ ఎం. హనుమా రెడ్డి, అధ్యాపకులు, విద్యర్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు..

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎస్‌పి

పుష్ప2 సినిమా టికెట్ల రేట్లు తగ్గించాలి

ప్రజాశక్తి-నెల్లూరు:సామాన్య పేద ప్రజలకు వినోదాన్ని దూరం చేస్తూ ఇష్టం వచ్చినట్టు సినిమా టికెట్ల రేట్లు పెంచుకోమని చెప్పిన ప్రభుత్వ చర్యలను డివైఎఫ్ఐ నగర కమిటీ వ్యతిరేకించింది. శుక్రవారం డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ సినీ నిర్మాతలు పుష్ప2 సినిమా లాంటి భారీ బడ్జెట్ సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వచ్చేలా పెట్టిన పెట్టుబడికి రెట్టింపు ఆదాయం వచ్చేలా సినిమా టికెట్ల రేట్లు భారీగా పెంచడం సిగ్గుచేటన్నారు. ప్రేక్షకుల పైన భారం వేయడం సిగ్గు మాలిన చర్య అన్నారు. గతంలో రూ.150 లు ఉన్న సినిమా టికెట్ ధర ప్రస్తుతం రూ.500లుగా ఉందన్నారు. సామాన్యులకు పేద ప్రజలకు రేట్లు పెంచకుండా సాధారణ రేట్లకే టికెట్లు అమ్మాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో సినీహీరో అభిమానులను యువతను విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి శేఖర్, నగర కమిటీ సభ్యులు రవి, నాయకులు షేక్ అన్వర్, మునితేజ, మధు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరసింహ

చీకవోలులో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-సైదాపురం:మండల పరిధిలోని చీకవోలు గ్రామ సచివాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అనురాధ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. భూ సమస్యలపై ప్రజలు తెలియజేసిన సమాచారం మేరకు గ్రామ సచివాలయం నిర్వహించిన రెవెన్యూ సదస్సులోని కొన్ని సమస్యలకు పరిష్కారం చూపబడుతూ. 31 మంది రైతులు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని తెలియజేశారు. సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేసి పాస్ పుస్తకాల కోసం ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ .ఫారెస్ట్. స్పెషల్ ఆఫీసర్. ఎండోమెంట్. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - లింగసముద్రం:రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్ఇ. శారద చెప్పారు. శుక్రవారం ఆమె రాళ్లపాడు ప్రాజెక్టు పరిశీలించారు. ప్రాజెక్టు నీటిమట్టాన్ని పరిశీలించారు. ప్రాజెక్టులో 19.7 అడుగులు నీటిమట్టం ఉంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతున్న తరుణంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జనరేటర్ సిద్ధం చేసుకోవాలని, కొత్త స్పిల్ వే గేట్ల ద్వారా నీటిని విడుదల చేయాలని చెప్పారు. ప్రాజెక్టు సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. ఆమె వెంట ప్రాజెక్టు డిఇ వెంకటేశ్వరరావు, ఏఈలు చంద్రమౌళి,నవీన్ ప్రాజెక్టు సిబ్బంది ఉన్నారు.

పరిశీలిస్తున్న ఎస్ఇ శారద

సమస్యల పరిష్కారానికే సదస్సులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రెవెన్యూ సమస్యలు పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మండల ప్రత్యేక అధికారి, జిల్లా స్పెషల్ కలెక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న చెరుకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహశీల్దార్ టివిఎస్ కృష్ణ ప్రసాద్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ పాల్గొన్నారు.

హోంగార్డుకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-గుడ్లూరు: గుడ్లూరు సర్కిల్ కార్యాలయంలో హోంగార్డుగా పని చేస్తున్న శ్రీనివాసులు జిల్లా ఉత్తమ హోంగార్డుగా ఎంపిక కావడంతో ఎస్‌పి శ్రీకాంత్ ద్వారా అవార్డు శుక్రవారం అందుకున్నారు. గుడ్లూరు పోలీస్ స్టేషన్లో హోంగార్డుగాకొంతకాలం పనిచేశాక శ్రీనివాసుల కష్టానికి సర్కిల్ కార్యాలయానికి బదిలీ చేశారు. సిఐ మంగారావు, ఎస్ఐ వెంకట్రావు, హోంగార్డుకు అభినందనలు తెలియజేశారు.

ఇళ్ల స్థలాలు కేటాయించే వరకూ పోరాటం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు సిపిఎం పోరాడుతూనే ఉంటుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ స్పష్టం చేశారు. సిపిఎం 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని నరుకూరు సెంటర్ సిఐటియు ఆఫీసు నుంచి ప్రచార జాత, వ్యాన్ ర్యాలీ శుక్రవారం మండలంలో నరుకూరు సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా టివివి ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరం శేషయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు మాట్లాడుతూ పాపిరెడ్డిపాలెం భూపోరాట భూముల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం చేయడం జరిగిందన్నారు. నిరుపేదల గుడిసెలు ప్రభుత్వం దగ్గరుండి కూల్చడం చాలా బాధాకరమన్నారు. తిరిగి ప్రభుత్వమే నిరు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు సిపిఎం పోరాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 7,8 తేదీలలో ఇందుకూరుపేటలో జరుగే సిపిఎం నెల్లూరు జిల్లా 25వ మహాసభలను జయప్రదం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కా ర్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, టిపి గూడూరు మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మం డల కమిటీ సభ్యులు వేగూరు వెంకయ్య, మోచర్ల రాధయ్య, కందిపాటి రమణమ్మ, అజ్మ, నాశిన పరుశురామయ్య, ఏ. గోపి, శివ, దయాకర్, రఘు, మనోహర్, వేగూరు శంకరయ్య, నాశిన గోపి, అన్నం పరశురామయ్య, వెంకటేష్, జయమ్మ, తులశమ్మ, పోలమ్మ పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

ప్రజాశక్తి-కందుకూరు:కందుకూరు సబ్ డివిజనల్ కార్యాలయంలో సబ్ డిస్టిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అధారిటీ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఉప జిల్లా వైద్య ఆరోగ్యాశధికారిణి డాక్టర్ ఎం. ప్రియం వద అధ్యక్షతన గురువారం జరిగింది . సబ్ కలెక్టర్ టి. పూజ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల వివక్ష చూపవద్దని లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్య నేరమని అలాంటివి ప్రోత్సహించకూడదని అన్నారు. పుట్టబోయేది ఆడబిడ్డ లేదా మగ బిడ్డ అని అడగకూడదని తెలిపారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం ప్రియంవద మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల చిన్నచూపు చూడవద్దని అలా వివక్ష చూపిస్తూ ఎక్కడైనా లింగం నిర్ధారణ పరీక్షలు చెప్పినా చేసినా కఠిన శిక్షలు తప్పవని తెలిపారు . కమిటీ సమావేశంలో రూరల్ ఎస్ఐ బి. బి. మహేంద్ర నాయక్, ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం.సుగుణ కుమారి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ టి తులసీరామ్,చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వై.హరి కృష్ణ ప్రసాద్, వరల్డ్ విజన్ మేనేజర్ కే. ఎషియా,మున్వర్ సుల్తానా బేగం పాల్గొన్నారు.



సీనియర్ న్యాయవాది కెఎస్ఎన్‌కు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు బార్ అసోసియేషన్ హాల్‌లో సీనియర్ న్యాయవాది కురుగంటి సత్యనారాయణ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కురుగంటి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఇన్ఛార్జ్ ప్రెసిడెంట్ యు వి సుబ్బారావు, జనరల్ సెక్రెటరీ శివకుమార్ లతో పాటు సీనియర్ న్యాయవాదులు బచ్చలి మురళీకృష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు, ఎం మల్లిఖార్జున, పెన్నా క్రిష్ణయ్య, హరి కోటేశ్వరరావు, బట్టరుశెట్టి సాయిశంకర్, రాఘవేంద్ర, పెట్లూరి మురళి, ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

పర్యాటక రంగం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక, దేవాదాయ, అటవీశాఖ పరిధిలోని దర్శనీయ ప్రదేశాల పూర్తి సమాచారాన్ని ఆన్లైన్లో వికీపీడియాలో అప్లోడ్ చేయాలని సూచించారు. సమావేశంలో రమణ ప్రసాద్,డీఎం టూరిజం శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి మహబూబ్ బాషా, డిపిఓ శ్రీధర్ రెడ్డి ,డిఈఓ బాలాజీ రావు, సోమశిల ఎస్ఈ వెంకట రమణా రెడ్డి,ఎండోమెంట్స్,ఇరిగేషన్,టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్లపై పశువులుకనిపిస్తే గోశాలకే

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక వి.ఆర్.సి సెంటర్, ఆర్.టి.సి బస్టాండ్, పొదలకూరు రోడ్డు, ప్రాంతాల్లో సంచరిస్తున్న 6 పశువులను కల్లూరుపల్లి గోశాలకు శుక్రవారం తరలించారు.

దొంగ అరెస్టు

ప్రజాశక్తి-కందుకూరు:అంకమ్మ గుడి సమీపాన మెడికల్ షాపు వద్ద ఉంచిన ఎపి39 8100 నెంబర్ గల డీలక్స్ హీరో మోటార్ సైకిల్ అపహరణకు గురైందని పట్టణానికి చెందిన పాశం నవీన్ అనే అతని ఫిర్యాదు మేరకు కందుకూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న ఎస్ఐ వి. సాంబశివయ్య వారి సిబ్బంది శుక్రవారం ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన గుంటక మాల్యాద్రి అనేవ్యక్తి ఇంటి దగ్గర అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సదరు పాశం నవీన్ కు సంబంధించిన మోటార్ బైక్ తో పాటు, కందుకూరు పొన్నలూరు హైదరాబాద్ భీమవరం తదితర ప్రాంతాల్లో దొంగలించిన మరో ఐదు బైకులను మొత్తం సుమారు రెండున్నర లక్షల రూపాయలు విలువగల ఆరు మోటార్ బైకులు అతని నుండి స్వాధీనపరచుకున్నారు. ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుపరిచారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరురూరల్:మండలంలోని మోచర్ల గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ వెంకటేశ్వరరావు శుక్రవారం తనిఖీ చేశారు. ఎంఎస్ఎంఇ సర్వేలను బాధ్యతగా నిర్వర్తించాలని స్థానికంగా వచ్చినటు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్చరిం చారు. సచివాల యంలోని సిబ్బంది హాజరు పరిశీలించారు. .ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ మార్టిన్ లూథర్ భూపతి ఉన్నారు.

లోకేష్ బాబును కలిసిన డాక్టర్ దివి శివరాం

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ , మానవ వనరుల శాఖమాత్యులు నారా లోకేష్ బాబును ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం దంపతులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ బాబు , శివరాం మధ్య కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివద్ధి పనులు, పార్టీ బలోపేతంపై చర్చ జరిగినట్లు తెలియజేశారు.

మురుగునీరు తొలగించాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరులోని రెండవ సచివాలయం పరిధిలో ప్రధాన రహదారి పక్కన వర్షపు నీటి నిల్వలను మోకాల లోతు మురుగు నీటిని వెంటనే తొలగించాలని స్థానికులు అధికారులకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు స్థానిక సర్పంచ్ శంకర్‌ని ఇంజినీరింగ్ అధికారులని తీసుకొని సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

పలుచోట్ల అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-నెల్లూరు :అణగారిన వర్గాల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన పోరాటాల జ్యోతి నేటికీ అనేకమంది జీవితాలలో వెలుగులు నింపుతోందని మేయర్ స్రవంతిజయవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా వి.ఆర్.సి సెంటర్ వద్ద ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి మేయర్ దంపతులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడారు.

నివాళులర్పిస్తున్న మేయర్ స్రవంతి

ప్రజాశక్తి–నెల్లూరు:కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, సోమేశ్వర రావు, విద్యా వాలంటీర్ రాశి, విద్యార్థులు పాల్గొన్నారు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని డి.కె. బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్, ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహా పరి నిర్వాణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ కొండయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు కరుణకుమారి, ప్రసన్న, భారతి లతో బాటు లెక్చరర్లు బాబాసాహెబ్ కు ఘన నివాళులర్పించారు.

ప్రజాశక్తి-లింగసముద్రం:స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారంభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంపీడీఓ కట్ట శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం సర్పంచ్ పులి రాఘవులు, మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిమేర నాగిరెడ్డి,రాజారపు మాలకొండయ్య,గాలంకి ప్రసాద్, చిరుతోటి బాలకోటయ్య,కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కందుకూరు వైసిపి కార్యాలయంలో జరిగినటువంటి వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రేణమాల అయ్యన్న అధ్యక్షత వహించి మాట్లాడారు.

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, రాయపాటి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, రెబ్బవరపు మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీనివాసరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కందుకూరు నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎఏడి అసోసియేషన్ ఉపాధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యకంలో వైసిపి నాయకులు జమ్మలమడుగు రవి కుమార్, కట్టా. వెంకట సుచరిత ,సీనియర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్, శీలం సుధీర్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు:ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం జిల్లా లో ఫిబ్రవరి 6,7,8,9 తేదీల్లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళీ తెలిపారు. శుక్రవారం రామకోటయ్యనగర్ ప్రాంతంలోని ఏఐవైఎఫ్ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి షేక్ మున్నా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ పాలకవర్గ విధానాల వల్ల దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని, యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. సమావేశంలో ఏఐవైఎఫ్ నిర్మాణ బాధ్యులు సురేష్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మధు, షేక్ గౌస్ బాషా, సర్దార్ అన్సర్, ఫైవ్ రోజ్ ,విజయ్ ,మనోహర్, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

అఖిలపక్ష సదస్సు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి : వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఆదివారం 8న వైఎస్‌ఆర్ కడప జిల్లాలో జరిగే అఖిలపక్ష సదస్సును జయప్రదం చేయాలని వెలుగొండ సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉదయగిరి ప్రాంత ప్రజలు అందరూ ఆ సదస్సుకు హాజరు కావాలని కరపత్రాలను దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామంలో వెలుగొండ సాధన సమితి నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాం ప్రసాద్, పలువురు వక్తలు మాట్లాడుతూ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే నీరు పుష్కలంగా ఉంటేనే అభివృద్ధి చెందుతుందని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా ఉదయగిరి ప్రాంతానికి సరైన తాగు, సాగునీరు లేకుండా వెనుకబడి ఉందని వాపోయారు. ఇక్కడి ప్రజలు వ్యవసాయంపై ఆధారపడినా సరైన నీటి వసతి లేక పంటలు పండే పరిస్థితి లేదని, అందుకనే ఈ ప్రాంత ప్రజలు ఎక్కువమంది వలసలు వెళ్లి, బతికే పరిస్థితి ఉందని తెలియజేశారు. ఈ పరిస్థితి మారాలంటే వెలుగొండ ప్రాజెక్టు ఒక్కటే మార్గమని తెలియజేశారు. అందుకనే ఈ ప్రాంత ప్రజలు వెలుగొండ ప్రాజెక్టు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

'పుష్ప-2' టికెట్ల ధరలు తగ్గించండి..

ఫిర్యాదు చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో రామకృష్ణ థియేటర్‌లో ప్రదర్శిస్తున్న పుష్ప-2 చిత్రం టికెట్లను థియేటర్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ధరకు విక్రయిస్తున్నారని దానిపై చర్యలు తీసుకోవాలంటూ కెవిపిఎస్ ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఈ థియేటర్‌లో అధికంగా టికెట్లను విక్రయిస్తున్నారని తెలిపారు. దానివల్ల సినిమా చూసేందుకు వస్తున్న సామాన్య ప్రజలకు భారంగా మారిందని వెంటనే థియేటర్‌పై చర్యలు తీసుకోవాలంటూ తెలిపారు. అలాగే ఈ సినిమా నేర ప్రవర్తిని ప్రోత్సహించేలా ఉందని ఇటువంటి సినిమాలు బ్యాన్ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆర్‌డిఒ అందుబాటు లేకపోవడంతో కార్యాలయ ఎఒకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీరితోపాటు స్థానిక పార్టీ కార్యకర్తలు సినీ వీక్షకులు హాజరయ్యారు.

చిన్నారులకు అన్నదానం

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ మంత్రి, ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ మాదాల జానకిరాం 7వ వర్ధంతి శుక్రవారం నెల్లూరులోని మాదాల స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంధువులు, స్నేహితులు, అభిమానులు పలువురు పాల్గొని మాదాలకు నివాళులు అర్పించారు. అనంతరం నెల్లూరులోని ప్రగతి చారిటబుల్ సంస్థలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సంస్థలోని వందలాది మంది వికలాంగ పిల్లలకు మాదాల కుమార్తెలు ఆహార పదార్థాలు వడ్డించారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎ సోదరుడు కాకర్ల వెంకటేశ్వర్లు, కిమ్స్ వైద్య సంస్థల అధినేత గిరిధర్ నాయుడు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు నర్రా శ్రీధర్, జనార్ధన్ నాయుడు, ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షుడు వి.శ్రీరామ చంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి సూచనలతో టిడిపి సభ్యత్వాలను మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి రామయ్య, లక్ష్మయ్య వేగవంతం చేశారు. శుక్రవారం స్థానిక బిసి కాలనీలో సభ్యత్వాలను నమోదు చేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆదేశాలతో మన్నేటి వెంకటరెడ్డి సూచనలతో పట్టణంలో సభ్యత్వ నమోదు వేగవంతం చేస్తున్నామన్నారు. కాలనీలో వంద సభ్యత్వాలు చేశామన్నారు. ప్రతి గడపలో టిడిపి సభ్యత్వాలు నమోదు చేసేందుకు ప్రతి ఒక్కరూ ఆకర్షితులై వారికి వారే ముందుకు వస్తున్నారని, రూ.100లతో రూ.5లక్షల బీమా కల్పించడంపై ముఖ్యమంత్రిని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌ను అభినందిస్తున్నారన్నారు. చల్లకోలుసు వెంగళరావు, నాగరాజు, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేరెంట్ - టీచర్ మీటింగ్ నడపాలి

ప్రజాశక్తి-కావలి : వైకుంఠపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను కావలి ఎంఇఒ-1 బి.గోవిందయ్య శుక్రవారం సందర్శించి, శనివారం జరగబోవు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ గురించి ఉపాధ్యాయులు, పాఠశాల ఎస్.ఎం.సి. చైర్మన్‌లతో చర్చించారు. ఆ మీటింగ్‌ను జయప్రదం చేయాలన్నారు. తమ తల్లిదండ్రులను సమావేశానికి తప్పక తీసుకొని రావాలని విద్యార్థులకు తెలిపారు.

జాబ్‌మేళా క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ "జాబ్‌మేళా" క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ అబ్దుల్ ఖయ్యుమ్ సీడాప్ మేనేజర్ హైమావతి, ఎపిఎస్ ఎస్‌డిసి కోఆర్డినేటర్స్ శ్రావణి, బాలశ్రీ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో డి.ఆర్. క్రీడా మైదానంలో శుక్రవారం విఎస్‌యు స్థాయి అంతర్ కళాశాల ఆటల పోటీలు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జెబి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ పాల్గొని జాతీయ జెండా వందన కార్యక్రమం అనంతరం క్రీడాకారులు ఉద్దేశించి ప్రసంగించారు. విశిష్ట అతిథి విక్రమ సింహపురి రెక్టర్ డి.విజయకుమార్ రెడ్డి ప్రసంగిస్తూ క్రీడాకారులు క్రమశిక్షణ, లక్షణాలు, సానుకూల దృక్పథం అలవరచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, ఫిజికల్ డైరెక్టర్, క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, యూనివర్శిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ సి.హెచ్.వెంకటయ్య, యూనివర్శిటీ అబ్జర్వర్ మీట్ పరిశీలకులు డా. ఏ. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. విశ్వ విద్యాలయ పరిధిలోని 15 కళాశాల క్రీడాకారులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్లో వివిధ రికార్డు, సిడీ ఫైలు, దర్యాప్తు ఫైల్‌ను పరిశీలించారు. రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సిఐ వేమారెడ్డి, ఎస్ఐ సైదులుకు గంజాయి, సాండ్, ఇల్లీగల్ వ్యాపారాలు, సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలని సూచించారు.

ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-విడవలూరు : షెల్ - ఇండియా సహకారంతో స్మైల్ ఫౌండేషన్ ద్వారా ఎంఇఒ వెంకటేశ్వర్లు, నాగవర్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం విడవలూరులోని రామతీర్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎస్. ఎస్ఓ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఇఒ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా షెల్ ఇండియా సహకారంతో స్మైల్ ఫౌండేషన్ వాళ్ళు జిల్లాలోని 53 పాఠశాలలకు ఐక్యరాజ్య సమితి ప్రతిపాదించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషయ్య, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధి రాష్ట్ర సమన్వయ కర్త విజయ సారథి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని కాగులపాడు గ్రామంలో ఉన్న నెల్లూరు లక్ష్మీ దేవమ్మ ఉచిత హాస్పిటల్‌లో 4వ తేదీ నుండి శంకర్ నేత్రాలయ చెన్నై వారితో కంటి పరీక్షల నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శంకర్ నేత్రాలయ ప్రముఖ డాక్టర్లతో కంటి పరీక్షలు నిర్వహించి కంటిలో శుక్లాలు (పొర) ఉన్నవారికి 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు చేస్తామన్నారు. ఆపరేషన్ అనంతరం కంటి అద్దాలతో పాటు మందులు కూడా ఉచితంగా ఇస్తామని తెలిపారు. సంప్రదించాల్సిన సమయం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటకు అని, ఆధార్ కార్డు తప్పక తీసుకు రావాలన్నారు.

ప్రజలను ముంచిన చంద్రబాబు

మాట్లాడుతున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కావలి : ఏదో చేస్తాడని ప్రజలు నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచేశాడని ఆరు నెలల కాలంలోనే చంద్రబాబు నాయుడు పాలించాడని మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విమర్శించారు. కావలిలో తన స్వగృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బాబు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేక పోతున్నారని, ఫీజు రియింబర్స్‌మెంట్, అమ్మఒడి, మత్స్యకార భరోసా లాంటి పథకాలు అమలుకు నోచుకోలేక అటకెక్కినాయన్నారు. ఆదేంటని ప్రశ్నిస్తే వైసిపి నాయకులు కార్యకర్తలు, పోస్టులు పెట్టిన వాళ్ళపై కేసులు బనాయిస్తూ, సోషల్ మీడియా వారిపై తప్పుడు కేసులు పెట్టి కొట్టించడం లాంటి అరాచక చర్యలు ప్రస్తుతం జరుగుతున్నాయని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కావలి ప్రజలకు మంచి చేయాలని లేదంటే కావలి ప్రజలు తగిన సమాధానం చెప్తారని, ప్రజలు గమనిస్తున్నారని రాబోయిరోజుల్లో తగిన విధంగా బుద్ధిచెప్తారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : చలి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నిరుపేదలకు కావలిలోని వివిధ ప్రాంతాల్లో సహృదయ ఫౌండేషన్ సౌజన్యంతో శుక్రవారం 'పేదలకు దుప్పట్లు' కార్యక్రమం చేపట్టారు. బి.దినకర్ ప్రముఖ డెంటిస్ట్, బిసి ఐక్యత భవన్ అధ్యక్షుడు అడ్డంకి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు నేతృత్వంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు పొన్నగంటి మాధవి అభినందించారు. సహృదయ చైర్మన్ బిందుక శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఆహార పదార్ధాలు, సవిత రమ, రావూరి వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వై.సావిత్రి, బిసి ఐక్యత భవన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు పంచాయతీ కప్పరాల తిప్ప గ్రామంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం ఎంఇఒ జయమ్మ, నరసింహారావు ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలలోని రికార్డులను పరిశీలించి ప్రిన్సిపాల్ పద్మావతితో మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులున్నారు.

నేడు డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం

ప్రజాశక్తి-కావలి : శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్టీసి కావలి డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు నెంబరు 99592 25643 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని, వీలైన సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. గత డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని పరిష్కరించామని ఆయన వివరించారు. డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పలుచోట్ల అంబేద్కర్‌కు ఘన నివాళులు

కావలిలో సిపిఎం ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-కావలి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కావలిలో సిపిఎం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగంలో నాడు అనేక హక్కులను కల్పించిన అంబేద్కర్ ఆశయాలు, మార్గదర్శకాలకు నేడు పాలించే పాలకులు తూట్లు పొడుస్తున్నారన్నారు. సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, పి.తిరుపాలు, యర్రంశెట్టి క్రిష్ణమోహన్, బి.క్రిష్ణయ్య, సిఐటియు నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని టిడిపి కార్యాలయంలో, ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో.. కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ సూచనల మేరకు డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ సందర్భంగా శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కో-ఆర్డినేటర్ సుధీర్ తిరుమలశెట్టి, టౌన్ ప్రెడిడెంట్ పొబ్బా సాయి, ఐటి కోఆర్డినేటర్ బాలు పసుపులేటి, బోగోలు మండలం ప్రెసిడెంట్ వెంకటేష్, మస్తాన్, వినయ్ సుంకర, శ్రీను, కాలేబు, శ్రీహరి, మండ శ్రీను, వీర మహిళలు సాహితి, లక్ష్మి, హెలెన్, మాధురి, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి, పద్మ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి స్వగృహంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధు వృద్ధాశ్రమంలో.. కావలి పట్టణ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల ఆధ్వర్యంలో స్థానిక మధు వృద్ధాశ్రమంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా మాట్లాడుతూ ఆపద్బాంధవ సేవా టస్ట్ అధ్యక్షులు దామ మధు సూదన్ రావు, రాజ్యలక్ష్మి దంపతులు మంచి సామాజిక సేవాతత్పరులు అని కొనియాడారు. కార్యక్రమంలో రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్, ఎంవిఎన్. ప్రసాద రావు, మధు సూదనరావు, ఒ.మస్తానయ్య, పిఎంపి, ఘంటసాల రామచంద్రయ్య, శారద పిఎం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ బస్టాండ్‌లోని ఆయన విగ్రహం వద్ద, ఆత్మకూరు జిల్లా వైద్యశాలలో కార్యక్రమాలను నిర్వహించారు. ఆదిఆంధ్ర పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ బస్టాండ్‌లోని విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో హజరత్తమ్మ, రవీంద్ర, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు మాల కొండమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు లక్కు ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, జెవివి నాయకులు గాడి సుధాకర్, ఎంపిహెచ్‌ఇఒ మంద చిన్నయ్య, హెల్త్ సూపర్‌వైజర్ తానికొండ ప్రసాద్, ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్‌బాషా, ప్రత్యేక అవసరాల టీచర్ భారతి, నాగులూరు వెంకటేష్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆఫీస్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరులో టిడిపి మండల నాయకులు, దళిత నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీద గిరిదర్ మాట్లాడారు. బండి శ్రీనివాసులు, మేడా కృష్ణారెడ్డి, అనురాధ, కావలి జగన్, చెంతాటి రాజశేఖర్, రామిసేట్టి కష్ణ చైతన్య, దళిత నాయకులు ఎల్లు సల్మాన్, చింతల ఏడుకొండలు, కావలి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘం నాయకులు టి.కృష్ణ, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంగం పంచాయతీ కార్యదర్శి నరసయ్య, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బోగోలు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం డాక్టర్ కొర్ర చంద్రశేఖర్, విశ్వనాథరావు పేట బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ డిస్టిక్ చీఫ్ సునీల్ కుమార్, కుందుర్తి శ్రీనివాసులు, బత్తుల రవిచంద్ర, గంధం పెంచలయ్య, వెంకటేశ్వర్లు, భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ కట్టేపల్లి సింహాద్రి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ పద్మావతి ఆధ్వర్యంలో ఎపిఇఆర్‌యు అధ్యక్షులు డోల హరిప్రసాద్ గురుకుల పాఠశాలలో రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయిలో గెలుపొందిన శ్రీజకు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎల్.వేణు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కోవూరు : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు ఇంటూరు విజయ్, పతంగి రామారావు, కల్కి సత్యనారాయణ రెడ్డి, ఇందుపురు మురళి కృష్ణారెడ్డి, దువ్వూరు రంగారెడ్డి తదితరులున్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరు మండల కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి తహశీల్దార్ వై.నాగరాజు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు
గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ కె.అనిల్ కుమార్ శుక్రవారం డిసిపల్లి, నందవరం గ్రామ సచివాలయాల్లో నిర్వహించారు. కార్యక్రమంలోసర్వేయర్ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి కోనంకి శ్రీనివాసులు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్ మల్లారెడ్డి, తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్, కావలి రూరల్ సిఐ రాజేశ్వర రావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని పెరమన పంచాయతీలో తహశీల్దార్ సోమ్లా నాయక్ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి రమేష్ నాయక్ పాల్గొని తహశీల్దార్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పిట్టు పట్టాభిరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : మండల పరిధిలోని చాగలకొండ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ హమీద్ భాషా, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని తహశీల్దారు స్ఫూర్తిరెడ్డి తెలిపారు. ఆమె శుక్రవారం నాయుడు పాలెం గ్రామపంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. శనివారం నార్తురాజుపాళెంలో రెవెన్యూ గ్రామసభను నిర్వహిస్తున్న తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని రేవూరు సచివాలయంలో శుక్రవారం తహశీల్దార్ సుభాషిణి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 8 అర్జీలు ఇవ్వగా వాటిలో 4 అర్జీలను వెంటనే పరిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఆమె శుక్రవారం ఊటుకూరు పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో గ్రామస్తులతో మాట్లాడారు.

నేడు ఎంఎల్‌ఎ ఆధ్వర్యంలో సదస్సు

ప్రజాశక్తి-ఉదయగిరి : మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, రెవెన్యూ సదస్సుకు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ పాల్గొంటారని టిడిపి మండల అధ్యక్షులు బయన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు పంచాయతీ ప్రజలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహాసభ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్

సిపిఎం జిల్లా 25వ మహాసభ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు అజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ ఈ మహాసభలు చాలా కీలకమైన దశలో జరుగుతున్నాయని తెలిపారు. షాదీమంజిల్ వద్ద జరిగే ఈ బహిరంగ సభలో ఆటో కార్మికులు, సిపిఎం సభ్యులు, సానుభూతిపరులు, కార్మికులు, కర్షకులు, ప్రజానీకం పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించాలి

వినతినిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-దుత్తలూరు : భైరవరం పంచాయతీ తురకపల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీకి సంబంధించి శ్మశాన వాటికలో బోరు, షెడ్డు, ప్రహరీని వెంటనే ఏర్పాటు చేయాలని ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లుకు సిఐటియు నాయకులు నేలటూరి సింహాద్రి అర్జీ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తురకపల్లి ఎస్‌సి కాలనీ గ్రామస్థులు చాలా కాలంగా శ్మశానానికి సరైన మార్గం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పైఅధికారులు స్పందించి శ్మశానవాటిక మంజూరు చేయాలని కోరారు. ఆయనవెంట రైతు లక్ష్మయ్య ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-దగదర్తి : ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన ఇంటి వద్ద ఎపిఆర్ఎస్‌సిఎస్‌టిఇఎస్‌ఎ తరపున కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వారు వివరించిన సమస్యలపై చాలా సానుకూలంగా మంత్రి స్పందించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు సిహెచ్.చిట్టిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలతాటి.గిరీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన దినేష్‌రెడ్డి

ప్రజాశక్తి-విడవలూరు
ఎపి ఎన్విరాన్‌మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ ఆనంద్‌ను కలిశారు. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు గురుంచి జిల్లాలో ఉన్న పరిశ్రమల వ్యర్థాలు ఎలా నిర్వీర్యం చేస్తున్నారు అనే అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

పైలెట్ ప్రాజెక్టు శిక్షణ

ప్రజాశక్తి-విడవలూరు
ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిడిఒ నగేష్ కుమారి ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలకు సమగ్ర సర్వే చేయించడానికి గానూ శిక్షణ, తదుపరి వెంటనే సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ కిరణ్, ఐటిడి ఎపిఐఒ సుధాకర్, ఎపిఐఒలు మస్తాన్, ప్రశాంత్, పంచాయతీ సెక్రటరీలు వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK YESDANI BAHSA (Old Name) son of SHAIK GUSH BASHA resident of D.No.10-50-10, Co-Operative Colony, Near Railway Gate, Kavali Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my name as

SHAIK YESDANI BASHA
(New Name)
hereafter call all purpose in future.

డాక్యుమెంట్ పోయినది

మండవ జయరామయ్య, కావలి అనునాకు చెందిన కడప జిల్లా, బద్వేల్ సబ్ డివిజన్, గోపవరం మండలం, గోపవరం గ్రామ **సర్వే నెం. 107/1ఏ** లోని ఒక ఎకరా పొలం కొనుగోలు చేసిన 557/2002 నెంబరు గల ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ **తే30-11-2024**దిన కావలి జనతాపేటలో జెరాక్స్ షాప్‌కు పోతుండగా పోయినది. దొరికిన వారు నాకు చేర్చగలరు.

ఇట్లు
మండవ జయరామయ్య
సెల్: **8074844318**

VIVEKANANDA B.Ed COLLEGE
Near Oguru, **Kandukur** - 523105. Prakasam Dist. A.P.
Email ID: VKDRB.Ed@yahoo.com
Website www.vivekananda educational Society.com
(Recognised by N.C. T. E & Affiliated To Andhra Kesari University)
B.Ed. ADMISSIONS NOTIFICATION -2024
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA & SPOT ADMISSIONS(CATEGORY-A)
Applications are invited from Edcet-2024 qualified (or) Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-26. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee. CAT-B & spot admissions are conducted at college from 07/12/2024 to 13/12/2024.Interested candidates may come with all original certificates & Tution fee. Admissions will be made on purely merit basis.
Vacancy position : Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions) - 70 SEATS
EWS Quota - 10 seats
Cell No: 98497 11115, 88855 66266 **PRINCIPAL**

ANNIE BESANT COLLEGE OF EDUCATION
Near Oguru, **Kandukur** - 523105. Prakasam Dist. A.P.
Email ID: naidumalyadri1977@gmail.com
Website www.annibesationalsociety.com
(Recognised by N.C. T. E & Affiliated To Andhra Kesari University)
B.Ed. ADMISSIONS NOTIFICATION -2024
CATEGORY-B(25%)-UNDER MANAGEMENT QUOTA & SPOT ADMISSIONS(CATEGORY-A)
Applications are invited from Edcet-2024 qualified (or) Non EDCET candidate's seeking admissions into two years B.Ed course for the year of 2024-26. Applications can be obtained from the college website or office in person at working hours and also apply through online or offline with paying of registration fee. CAT-B & spot admissions are conducted at college from 07/12/2024 to 13/12/2024.Interested candidates may come with all original certificates & Tution fee. Admissions will be made on purely merit basis.
Vacancy position : Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions) - 71 SEATS
EWS Quota - 10 seats
Cell No: 88855 66266, 98497 11115 **PRINCIPAL**

ALEXA COLLEGE OF EDUCATION
Saraswathi Nagar, Venkatachalam (M), SPSR Nellore District.
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Ph: 99590 06820, 88979 18880
Email: alexabedcollege@gmail.com
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2024-25 Last Date for Receipt of Filled Applications and Allotments is 07-12-24 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET- 2024 and APSCHE GUNTUR.
Secretary / Correspondent **Principal**

UNIVERSAL CHRISTIAN B.Ed., COLLEGE
Indukurpet, SPSR Nellore (Dt) - 524 314
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTC Delhi)
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B'Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc./B.Com/BCA/BBA/B.Tech/Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2024-25 Last date for Receipt of Filled Applications and Allotments is 07-12-24 Seats will be filled as per the norms of the Convenor AP Ed.CET- 2024 and APSCHE GUNTUR.
Wanted Phisical Director with MPED
Interview Date 09-12-24 10 a.m at our institute.
Correspondent: M.CAESAR ARNOLD Principal
Cell: 9885988447 7093615775

SANA COLLEGE OF EDUCATION
Beside Eenadu, Chemudugunta, Nellore-524320, Estd: 2002
Recognised by NCTE, New Delhi:: Affiliated to V.S.University, Nellore
Contact: 99498 95610, 95532 66106
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2024-25 Last Date for Receipt of Filled Applications and Allotments is 07-12-24 Seats will be filled as per the norms of the Convenor AP Ed. CET- 2024 and APSCHE GUNTUR.
Principal

D.D.R. B.Ed., College
4th Lane, Haranadhapuram, Nellore
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Ph: 99669 74666
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2024-25 Last Date for Receipt of Filled Applications and Allotments is 07-12-2024 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET- 2024 and APSCHE GUNTUR.
Secretary / Correspondent **Principal**

SIDDHARTHA B.Ed., COLLEGE
B.V.NAGAR, SPSR NELLORE DISTRICT
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Ph : 8008012125
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2024-25 Last Date for Receipt of Filled Applications and Allotments is 07-12-24 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET- 2024 and APSCHE GUNTUR.
Secretary / Correspondent **Principal**

GUTHIKONDA SREERAMULU COLLEGE OF EDUCATION
(Affiliated to V.S.University Nellore & Recognised by NCTE Delhi)
Ramachandrapuram, Buchireddypalem (M), Nellore.
B.Ed., ADMISSION NOTIFICATION FOR MANAGEMENT ('B' Category) SEATS & SPOT ADMISSIONS
Eligibility ; B.A./B.Sc.,/B.Com/BCA/BBA/B.Tech/ Post Graduate from any UGC Recognised Indian University OC: 50% of marks in Aggregate and BC/SC/ST: 40% of marks Aggregate in the Degree / PG Degree in Relevent Methodology. Applications are Invited from the Eligible Candidates to fill the Category 'B' (Management) and Spot Admissions two Year B.Ed., Seats for the Batch 2024-25 Last Date for Receipt of Filled Applications and Allotments is 09-12-24 Seats Will be filled as per the norms of the Convenor AP Ed. CET- 2024 and APSCHE GUNTUR.
Secretary / Correspondent **Principal**